www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 5 మార్చి 2024

5

ఏలూరు

కొనసాగిన టెట్ పరీక్షలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిల్లా కేంద్రమైన ఏలూరులో టెట్ పరీక్షలు సోమవారం ఏడో రోజు కొనసాగాయి. సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, సిద్ధార్థ క్వెస్ట్ కాలేజ్, ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించిన పరీక్షల్లో ఉదయం పరీక్షకు 365 మంది హాజరు కావాల్సి ఉండగా 331 మంది హాజరయ్యారు. 34 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 668 మందికిగాను 585 మంది హాజరయ్యారు. 83 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఇఒ అబ్రహం తెలిపారు.

బిల్లు.. జేబుకు చిల్లు..!

- అదనపు ఛార్జీల పేరుతో కరెంటు బిల్లుల మోత
- రూ.500 బిల్లుకు సైతం రూ.200కు పైగా అదనపు ఛార్జీలు
- ఒక్కరోజు బిల్లు ఆలస్యమైతే రూ.100 ఫైన్
- సామాన్య ప్రజానీకం విలవిల
- ఎన్నికల తరుణంలో కరెంటు బిల్లులపై జనంలో తీవ్ర చర్చ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కరెంటు బిల్లుల మోతతో జనం అల్లాడిపోతున్నారు. ప్రతినెలా కరెంటు బిల్లు కట్టాలంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. వాడుకున్న కరెంటుకు, వస్తున్న బిల్లుకు సంబంధం లేని పరిస్థితి నెలకొంది. అదనపు ఛార్జీల పేరుతో సామాన్య ప్రజానీకాన్ని నిలువునా దోచేస్తున్నారు. గడువు తేదీకి ఒక్కరోజు బిల్లు చెల్లించడం ఆలస్యమైనా అదనంగా మరో రూ.వంద జరిమానా వేస్తున్న పరిస్థితి ఉంది. దీంతో తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక జనం లబోదిబోమంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 12 లక్షలకుపైగా గృహవిద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో అత్యధికం సామాన్య ప్రజానీకం వినియోగిస్తున్నవే. గతంలో రెండు నెలలకోసారి విద్యుత్ బిల్లు వచ్చేది. తర్వాత ప్రతినెలా విద్యుత్ బిల్లు వచ్చేలా మార్పు చేశారు. అధికారంలోకి రాకముందు ప్రజలపై భారాలు మోపబోమని చెప్పడం, వచ్చిన తర్వాత ఇష్టానుసారంగా ఛార్జీలు పెంచేయడం పాలకులకు పరిపాటిగా మారింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదనపు కరెంటు ఛార్జీల పేరుతో సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ట్రూఅప్, ఇతర ఛార్జీల పేరుతో పెద్దఎత్తున ప్రభుత్వం దోపిడీ సాగిస్తోంది. రూ.500 కరెంటు బిల్లుకు సైతం రూ.227 అదనపు ఛార్జీల పేరుతో గుంజుతోంది. ఫిక్సడ్, కస్టమర్, ఇడి ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఎ-2 వంటి అదనపు ఛార్జీల కింద ప్రతి బిల్లులోనూ రూ.వందల సొమ్ము అదనంగా వడ్డిస్తోంది. ఇదేమని అడిగినా సమాధానం చెప్పేవారే లేకుండాపోయారు. ఒకేఒక ఫ్యాన్, విద్యుత్ బిల్లు ఉన్న కుటుంబానికి సైతం రూ.700కుపైగా బిల్లు వస్తోంది. గతంలో రూ.300 నుంచి రూ.500 వచ్చే కరెంటు బిల్లులు అదనపు ఛార్జీల భారంతో దాదాపు రూ.వెయ్యికి చేరాయి. జిల్లాలో 80 శాతానికిపైగా ప్రజానీకం వ్యవసాయ పనులే జీవనాధారంగా జీవిస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ కార్మికులు 15 లక్షలకుపైగా ఉన్నారు. చిరువ్యాపారులు, చిరుద్యోగులు, చిన్నాచితకా పనులు చేసుకునే కార్మికులు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి వారంతా నెలంతా కష్టపడినా రూ.ఆరేడు వేలు ఆదాయం రాని పరిస్థితి ఉంది. ఆక్వా, స్పిన్నింగ్ మిల్లులతోపాటు ఇతర పరిశ్రమల్లో పనులకు వెళ్తున్న మహిళలకు రూ.200 నుంచి రూ.250 కూలి ఇవ్వడమే గగనంగా మారింది. రోజుకు పది గంటలు పని చేయించుకుంటే గంటకు రూ.25 కూడా ఇవ్వని దుస్థితి కొనసాగుతోంది. ఇలాంటి నిరుపేద కుటుంబాలు ప్రతినెలా రూ.500 నుంచి రూ.వెయ్యి కరెంటు బిల్లు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కరెంటు రీడింగ్ తీసే సిబ్బంది వస్తే చాలు ప్రతిఒక్కరూ ముందుగా అడిగేది ఈ నెల బిల్లు ఎంత వచ్చిందనే. గడిచిన ఏడాదిన్నర కాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. సంక్షేమ పథకాల పేరుతో పేదలకు న్యాయం చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. మరోపక్క విద్యుత్ ఛార్జీలతోపాటు ఇతర ఛార్జీల పేరుతో ఆ సొమ్మును లాగేసుకుంటున్న పరిస్థితి కన్పిస్తోంది.

వేసవిలో మరింత భారం

వేసవికాలం ప్రారంభమైంది. ఎండల తీవ్రత పెరుగుతోంది. ఇక నుంచి ఫ్యాన్ లేకుండా ఉండలేని పరిస్థితి ఉండనుంది. దీంతో ఇక నుంచి కరెంటు వాడకం పెరిగే అవకాశం ఉంది. దీంతో కరెంటు బిల్లుల గురించి సామాన్య ప్రజానీకం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కరెంటు ఛార్జీలు తగ్గించేలా, 200 యూనిట్ల కరెంటు వినియోగం వరకూ ఉచితంగా కల్పించాలని సామాన్య ప్రజానీకం రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో ఇప్పటికే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలవుతోంది. మన రాష్ట్రంలోనూ ఆ విధంగా అమలు చేయాలనే చర్చ జనాల్లో సాగుతోంది.

రూ.507 బిల్లుకు రూ..227 అదనపుఛార్జీలు వేసిన విద్యుత్ బిల్లు

'స్పందన'కు 208 అర్జీలు

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోపు నాణ్యతతో, పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి, డిఆర్‌ఒ డి.పుష్పమణి, జెడ్‌పి సిఇఒ కెఎస్ఎస్.సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, ఆర్‌డిఒ ఎస్‌కె.ఖాజావలీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ముక్కంటితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం, పెన్షన్లు, సర్వే, ఉపాధి, భూసర్వే, ఎలక్ట్రికల్ తదితరాలకు సంబంధించి మొత్తం 208 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమం కింద అందిన అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రధానమన్నారు. నాణ్యతను పర్యవేక్షించేందుకు జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీ పని చేస్తోందన్నారు. స్పందన పరిష్కార నివేదికకు అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫొటోలను తప్పనిసరిగా జత చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధిరులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

ఇ-చలానాల రద్దు కోరుతూ వినతులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

నగరంలో సీ సీ కెమెరాల ద్వారా విధించిన ఇ-చలానాలను రద్దు చేయాలని, స్టాప్‌లైన్, జీబ్రాలైన్ క్రమబద్ధీకరించాలని, సాంకేతిక లోపాలతో ఉన్న సిగ్నల్స్‌ను సరి చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు, పిడిఎఫ్ కెఎస్.లక్ష్మణరావుకు ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తరపున వినతిపత్రం అందజేసినట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపీ ఒక ప్రకటనలో తెలిపారు. నేరస్తులను, నేరాలను అదుపు చేయడానికి వినియోగించాల్సిన సీసీ కెమెరాలు ప్రజలపై భారాలను మోపేందుకు ఇ-చలానాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా, స్వయంఉపాధిగా ఫైనాన్స్ కంపెనీల వద్ద అప్పు చేసి, కిస్తీలు చెల్లిస్తూ ఆటో, క్యాబ్ వాహనాల ద్వారా జీవనోపాధి పొందుతున్నారని, ప్రతిరోజూ ఇంధనం కొనుగోలు, రోడ్ ట్యాక్స్, గ్రీన్‌ట్యాక్స్, ఫిట్‌నెస్ రెన్యువల్ వంటి రూపాల్లో ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు పన్నులను చెల్లిస్తున్నారన్నారు. అయినప్పటికీ రవాణారంగ కార్మికులకు ఎటువంటి సంక్షేమ చట్టాన్ని (వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు) చేయలేదని విమర్శించారు. ఏలూరు నగరంలో ఆటో, క్యాబ్ వాహనాలపై రూ.300 నుండి రూ.30 వేల వరకూ ఇ-చలానాలు విధించడం వల్ల దాదాపు పది వేల మంది డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇ-చలానాలను రద్దు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా ఇ-చలానాలను విధించడాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఆటో, క్యాబ్, ట్రక్ డ్రైవర్లను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

నేరాలను అదుపులో నిర్విరామ కృషి చేయడంతోపాటు ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా ఎస్‌పి మేరీప్రశాంతి సిబ్బందికి సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమాన్ని ఆమె సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు జిల్లా ఎస్‌పికి తమ వినతులను అందించారు. దీనిపై స్పందించిన ఎస్‌పి సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి ఆయా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎస్‌పి మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నేరాలను పూర్తిగా అదుపు చేయడంలో పోలీసు శాఖ సమర్థ వంతంగా కృషి చేయాలన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి మేరీప్రశాంతి

అభ్యర్థుల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలి

సిబ్బందికి శిక్షణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన దగ్గర నుండి నమోదు చేయడంలో ఎన్నికల వ్యయ పరిశీలనా బృందాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ ఆదేశించారు. స్థానిక సిఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, వీడియో సర్వేలెన్స్ టీమ్, పరిశీలనా బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్, ఎంసిసి, మీడియా సర్టిఫికేషన్ మోనటరింగ్ బృందాలకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సంబంధిత బృందాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను రెండు, మూడుసార్లు చదివి వాటిలోని అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వం, పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూసుకోవాలన్నారు. ఆయా బృందాలకు ఇచ్చే వాహనాలకు జిపిఎస్ అమరిక కూడా ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పక్కాగా అమలయ్యేలా సంబంధిత బృందాల నిఘా ఉండాలన్నారు. వారికి నిర్దేశించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఈ యాప్‌లో ప్రజలు ఫిర్యాదు చేయవచ్చన్నారు. తొలుత ఆయా బృందాలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, మార్గదర్శకాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీ చక్రపాణి సవివరంగా అధికారులకు వివరించారు. సమావేశంలో డిఆర్‌ఒ పుష్పమణి, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు, ఆర్‌డిఒలు ఎన్ఎస్‌కె.ఖాజావలీ, కె.అద్దయ్య, భవాని శంకరి, జిల్లా ఖజానాధికారి టి.కృష్ణ, ఎల్‌డిఎం డి.నీలాద్రి, కలెక్టరేట్ ఎఒ కె.కాశీవిశ్వేశ్వరరావు, పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, జెసి లావణ్యవేణి

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - టి.నర్సాపురం

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాలల జిల్లా కన్వీనర్ డిఎస్‌బి.శంకరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు అప్పలరాజుగూడెం (బాలురు), నాగిరెడ్డిగూడెం (బాలికలు), ముసునూరు (బాలికలు) పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశానికి, 6, 7, 8 తరగతుల్లో మిగిలిన ఖాళీలకు రూ.వంద రుసుముతో ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

హౌసింగ్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నూరుశాతం పూర్తి చేసి రెండు రోజుల్లో నివేదికను అందజేయాలని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమా నికి ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడిఒలతో హౌసింగ్ రిజిస్ట్రేషన్, ఆర్‌ఒఆర్ రీసర్వే గ్రామాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో కొన్ని మండలాలు హౌసింగ్ రిజిస్ట్రేషన్‌లో వెనుకబడి ఉన్నాయని, వీటిని గుర్తించి సంబంధిత ఎంపిడిఒలు క్షేత్రస్థాయిలో సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను నుర్వు శాతం పూర్తి చేసే లాగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు అదేవిధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సమస్యలుంటే వాటిని అధిగమించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పెండింగ్ ఎక్కువ కన్పిస్తోందని, దీన్ని రెండు రోజుల్లో అధిగమించాలని ఆదేశించారు. ఆర్‌ఒఆర్ ద్వారా గ్రామాల్లో చేపట్టిన భూ రీసర్వే పెండింగ్ ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ డి.పుష్పమణి, ఆర్‌డిఒ ఖాజావలీ, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, జెడ్‌పి సిఇఒ సుబ్బారావు పాల్గొన్నారు.

భవనాలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు

సౌకర్యాల కల్పనే లక్ష్యం

ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మండవల్లి

గ్రామాల్లో ప్రజలకు అవసరమయ్యే సౌకర్యాల కల్పనే జగనన్న ముఖ్యోద్దేశమని కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరావు తెలిపారు. మండవల్లి మండలంలోని మోకాస కలవపూడిలో రూ.30 లక్షలతో, పెరికేగూడెంలో రూ.14 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల భవనాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే జగన్, జగన్ అంటేనే అభివృద్ధి అని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో అంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామ్ దుర్గాప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ వీర్రాజు, వైస్ ఎంపిపి ఆదివిష్ణు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బేతపూడి ఏసేబురాజు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కురెళ్ల ఏసుమరియమ్మ, వైసిపి సీనియర్ నేత ముంగర మల్లికార్జునరావు, కానుకొల్లు సర్పంచి నాగరాజ్ థామస్, పిఎసిఎస్ అధ్యక్షులు గుడివాడ రాజ సత్యప్రసాద్, మండవల్లి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బొమ్మనుపోయిన గోకర్ణ యాదవ్, ఎంపిటిసి పెరుమల లక్ష్మీకాంతం, ఆర్‌బికె డైరెక్టర్ బావిశెట్టి స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఇంటర్మీడియట్ రాత పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగినట్లు ఏలూరు జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ బి.ప్రభాకర్‌రావు తెలిపారు. జిల్లాలోని 51 కేంద్రాల్లో సోమవారం జరిగిన మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు మొత్తం 16,773 మందికిగాను 15,903 మంది హాజరయ్యారు. 870 మంది గైర్హాజరయ్యారు. వీరిలో సాధారణ విద్యార్థులు 14,371 మందికి 13,815 మంది హాజరయ్యారు. 556 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్యావిభాగంలో 2,402 మందికి 2,088 మంది హాజరయ్యారు. 314 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 95 శాతం హాజరు నమోదైంది. జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ప్రభాకర్‌రావు తెలిపారు.

బిజెపి, మిత్రపక్షాలను చిత్తుగా ఓడించాలి: సిపిఐ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో బిజెపి, దానికి కొమ్ముకాస్తున్న వైసిపి, ఎన్‌డిఎ పక్షాలను చిత్తుగా ఓడించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానికంగా ఆ పార్టీ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, అమిత్‌షా వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకున్నారని విమర్శించారు. బిజెపికి రాష్ట్రంలో సొంతంగా ఒక్క సీటూ గెలిచే పరిస్థితి లేదని, అయినా వైసిపి, టిడిపి ఆ పార్టీకి లొంగిపోయాయని విమర్శించారు. మోడీ పాలనలో అన్ని తరగతుల ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు. మోడీ గత ఎన్నికల సందర్భంగా తాను అధికారంలోకి వస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, ఆత్మహత్యలు నివారిస్తానని రైతులను నమ్మబలికి అధికారం చేపట్టగానే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చి రైతులకు తీరని ద్రోహం తలపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి మోడీ రాజ్యాంగం, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం అమలు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు తమ్మా విశ్వేశ్వరరావు, ఎం.అలెగ్జాండర్, టివిఎస్.రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఎమ్‌డి.మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అందుబాటులో పదో తరగతి హాల్ టిక్కెట్లు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టిక్కెట్లను ఆన్‌లైన్‌లో నేరుగా విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డిఇఒ ఎస్.అబ్రహం తెలిపారు. స్కూళ్లతో సంబంధం లేకుండా విద్యార్థులు నేరుగా ఆన్‌లైన్ హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం సోమవారం నుంచి అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పరీక్షలకు 6,23,092 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.

వైసిపి గూటికి కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు వైసిపి గూటికి చేరారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో ఆయన వైసిపిలో చేరారు. ఆయనతోపాటు మాజీ జెడ్‌పిటిసి ముప్పిడి శ్రీనివాసరావు కూడా వైసిపిలో చేరారు. వీరికి సిఎం జగన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏలూరు ఎంఎల్‌ఎ ఆళ్ల నాని, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ఎస్‌పి మేరీప్రశాంతి

కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ప్రజాశక్తి - ఏలూరు

ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎస్‌పి మేరీప్రశాంతి అన్నారు. ఎన్నికల నిర్వహణ, బందోబస్తుపై సాయుధ దళాలతో స్థానిక ఎస్‌పి కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మేరీప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్ కేంద్రాలకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలిచ్చారు. పరిసర ప్రాంతాల్లో నిరంతరం సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేయాలన్నారు. ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్ఎస్.శేఖర్, ఏలూరు డిఎస్‌పి ఇ.శ్రీనివాసులు, ఏలూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, టుటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రావు, ఎఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నగరంలో సాయుధ బలగాలతో కలిసి పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు.



భవనాలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - భీమడోలు

పూళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతిభగల పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్థానిక దాతలతో పాటు ప్రవాసాంధ్రులు సైతం ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.భువనేశ్వరరావు తెలిపారు. అమెరికాలోని న్యూజెర్సీ ప్రాంతంలో నివాసముంటున్న స్థానికులు మద్దుల సూర్యనారాయణ, ప్రభావతి దంపతులు, ఎం.వెంకటేశ్వరరావు, లక్ష్మీ కుమారి దంపతులు పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న పది మంది ప్రతిభగల పేద విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున మొత్తంగా రూ.50 వేల ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. తమ పిల్లలు ఇదే పాఠశాలలో చదవిన నేపథ్యంలో సదరు కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వివరించారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఎంపిక చేసిన ప్రతిభగల పేద విద్యార్థులు మోహన సింధు, కె.లక్ష్మి ఐశ్వర్య, భాగ్య సింధుజ, బి.దుర్గశ్రీ, యశస్వి, తనుశ్రీ, పావని, సౌజన్య, సునీల్ కుమార్, వేమనలకు వారు ప్రోత్సాహకాలను అందజేశారు. సదరు విద్యార్థులు విద్యాపరంగా ఉన్నత స్థానాలకు చేరుకుని, ఉజ్వల భవిష్యత్తుతో తాము చదువుకున్న పాఠశాలకు గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బంది, అమెరికాకు చెందిన ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన ప్రవాసాంధ్రులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నిర్ణీత సమయంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలని ఆర్‌డిఒ భవానీ శంకరి ఆదేశించారు. నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేయాలని, వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను దిశ నిర్దేశం చేశారు.

'పది' పరీక్షలకు ఆరు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలోని పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం ఆరు కేంద్రాలను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. గతంలో మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలు ఉండేవన్నారు. తాజాగా భీమడోలు శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేశారన్నారు. ఈ క్రమంలో పోలసానిపల్లి అంబేద్కర్ గురుకులం(బాలికల) కేంద్రంలో 180, పూళ్ల హైస్కూల్‌లో 320, ఆగడాల లంక హైస్కూల్‌లో 210, గుండుగొలను, భీమడోలు హైస్కూల్‌లో ఒక్కొక్క దానిలో 340 వంతున పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. వీరందరికీ హాల్ టికెట్లు జారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేశారు.

ఇంగ్లీష్ పరీక్షకు 21 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - కలిదిండి

ఇంటర్ ప్రథమ సంవత్సర ఇంగ్లీష్ పరీక్షకు 21 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నంబూరి గోపాల కృష్ణంరాజు తెలిపారు. కోరుకొల్లు, కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షకు 119 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 98 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

అంకితభావంతో పనిచేయాలి

తహశీల్దార్ బి.మృత్యుంజయరావు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

విధుల పట్ల ప్రతి కార్మికుడు శ్రద్ధ, అంకితభావంతో పాటు తగు జాగ్రత్తలతో పనిచేయాలని ఆగిరిపల్లి మండల తహశీల్దార్ బి.మృత్యుంజయరావు కోరారు. మండల పరిధిలోని చొప్పరమెట్ల మేఘా గ్యాస్ కంపెనీలో ఈనెల 4 నుంచి 10 వరకు నిర్వహించే జాతీయ భద్రత వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాస్, జడ్‌పిహెచ్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, మేఘా గ్యాస్ హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్, మేఘా గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, పోలవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి తెల్లం రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బాలరాజు మాట్లాడుతూ అత్యవసర సమయంలో పేషెంట్లకు రక్తం ఎక్కించాల్సి వస్తే వేరే చోటునుంచి రక్తం రప్పించాల్సి వచ్చేది, ఇప్పుడు ఈ సెంటర్‌లో రక్తం లభిస్తుందని, పేషెంట్లు ఇబ్బంది పడనవసరం లేదని అన్నారు. వైద్య సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, మండల కన్వీనర్ ఆర్సురి రత్నాజీ, స్థానిక సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి - చింతలపూడి

అందరూ కష్టపడి పని చేయాలని, చింతలపూడి నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిని మెజార్టీతో గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని చింతలపూడి ఎఎంసి ఛైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. చింతలపూడిలో పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త విజయ రాజు, ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త సునీల్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి గ్రంథాలయ ఛైర్మన్ మిర్యాల దిలీప్, రమేష్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఎంపిపి గంజిమాల రామారావు

15వ ఆర్థిక సంఘం నిధులు, ఎంపీ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజిమాల రామారావు తెలిపారు. సోమవారం కనకాద్రిపురంలో జగనన్న కాలనీకి సిమెంట్ రోడ్ల పనులకు ఎంపిపి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. అందుకు సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు, తాగునీటి సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఎంపిపి నిధులతో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేస్తున్న ఆయనకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. డ్రెయిన్లు నిర్మించాలని ప్రజలు కోరడంతో దశల వారీ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఎంఎల్ఎ బాలరాజు దృష్టికి వచ్చిన తాగునీటి సమస్య పరిష్కారానికి ఇటీవల బోరు నిర్మాణంతో పరిష్కారమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంతలగూడెం గ్రామ కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపాల్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట కృపామణి, తిమ్మన్నకుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు చవల నాగేశ్వరావు, కనకాద్రిపురం గ్రామ పెద్దలు రాపోలు భాస్కరరావు, రాజవరపు శ్రీను, చాపల సంకురియ్య, గ్రామ సిఎ సకినాల రత్నకుమారి, దుదుగుల నాగమణి, వై.లక్ష్మి పాల్గొన్నారు.


సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి - భీమడోలు

మానవత భీమడోలు శాఖ చేపడుతున్న కార్యక్రమాలు గుర్తించి వారి ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన సహకారాన్ని అందజేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని శాఖ ఛైర్మన్ గుళ్ళ నూకరాజు, అధ్యక్షులు వట్టి సుగుణాకర్ తెలిపారు. దీనిలో భాగంగా ఫ్రీజర్ కొనుగోలు, కార్యాలయ భవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చే క్రమంలో దాతలు సత్తి సోమన్న, దేవి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు రూ.25 వేలు, ఏలూరుకు చెందిన సముద్రాల నాగరాజు, భీమడోలుకు చెందిన యర్రం శెట్టి వీర రాఘవులు, ఎం.నాగులపల్లికి చెందిన ఎం.రామకృష్ణ తన తండ్రి సురేంద్రనాథ్ చౌదరి జ్ఞాపకార్థం, పోలసానిపల్లి గ్రామానికి చెందిన చిలపర్తి ఆదినారాయణ ఒక్కొక్కరు రూ.5,116 వంతున విరాళాలను అందజేశారు. దాతలను శాఖ కార్యవర్గం అభినందించింది.

మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో సోమవారం జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షురాలుగా పరిమి లక్ష్మి(తోటపల్లి), కార్యదర్శిగా రానిమేకల సమ్మక్క(వడ్లమాను), కోశాధికారిగా షేక్ కాజాభీ(ఆగిరిపల్లి), ఉపాధ్యక్షురాలుగా షేక్ వహీదా(చిన్న ఆగిరిపల్లి), ఉపకార్యదర్శిగా కొండవరదల చందురాణి(సగ్గూరు)లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఎజిఎం శశికుమార్, మేనేజర్ గోపినాథ్, ఏరియా కో ఆర్డినేటర్ కె.విజయకుమారి, ఎపిఎం బి.రామకృష్ణ, సిసిలు వెంకటరత్నం, అరుణకుమారి, భాగ్యలక్ష్మి, సిబ్బంది రజిత, రాంబాబు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణంలోని విస్సన్నపేట రోడ్డులో రూ.2.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులకు ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి 7 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, సేలం రాము, పగడాల సత్యనారాయణ, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

చిన వెంకన్న బంగారం గోల్డ్ బాండ్ స్కీమ్‌కు జమ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలలో ఒకటైన శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ద్వారకా తిరుమలలో స్వామి వారికి హుండీల ద్వారా వచ్చిన బంగారం మిశ్రమం, కానుకల ద్వారా వచ్చిన బంగారాన్ని గోల్డ్ బాండ్ స్కీముకు సోమవారం దేవస్థానం అధికారులు అందజేశారు. 6 కేజీల 10 గ్రాముల బంగారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, దేవస్థానం అధికారులు, కార్యనిర్వాహణ అధికారి వేంద్ర త్రినాధరావు, డిప్యూటీ కార్యనిర్వహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ విజయరాజు, ఇన్‌ఛార్జి ఆర్‌జెసి, గోల్డ్ అప్రైజర్ దేవాదాయ శాఖ వారు, అసిస్టెంట్ కమిషనర్ దుర్గా భవాని దేవస్థానం అధికారుల సమక్షంలో గోల్డ్ బాండ్ స్కీమ్‌కు అందజేశారు.

'నేడు జయహో బిసి'

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

గుంటూరు జిల్లా కాజా దగ్గర ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఈనెల 5వ తేదీన మంగళవారం నిర్వహించే రాష్ట్రస్థాయి జయహో బిసి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి, టిడిపి రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ జంపన వీరశ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిసి డిక్లరేషన్ ప్రకటిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా బిసి కో-ఆర్డినేటర్ గజ్జల గణేష్, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు రెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

గ్రామసభల సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు ఎడి ఉషారాణి

ప్రస్తుత రబీ సీజన్‌లో నిర్వహించిన పంట నమోదు ప్రక్రియలో లోపాలు సవరించేందుకు నిర్వహిస్తున్న గ్రామసభల సేవలను వినియోగించుకోవాలని భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ రైతు భరోసా కేంద్రాల వద్ద సోమవారం నిర్వహించిన గ్రామ సభలకు వ్యవసాయ అధికారి హాజరయ్యారు. సామాజిక తనిఖీలో భాగంగా రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శన కోసం ఉంచిన జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటల నమోదు పక్రియలో అభ్యంతరాలను తెల్పుకునేందుకు ఈనెల 5వ తేదీ వరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. 13,159 ఎకరాల్లో 4,498 మంది రైతులకు చెందిన వివరాలను నమోదు చేశామన్నారు. 14 రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ కోసం వివరాల ప్రదర్శన చేశామన్నారు. రైతులు పంట నమోదులో విస్తీర్ణం, సాగు చేసే రకం, సాగునీటి కోసం వ్యవసాయ ఆధార వివరాలు వంటి అంశాలలో తేడాలు ఉంటే రైతు భరోసా కేంద్రం సిబ్బందికి వాటిని తెలియజేసి, సరి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


వివరాలు తెలియజేస్తున్న వ్యవసాయ అధికారులు

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పోలవరం డిఎస్‌పి సురేష్ కుమార్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో సోమవారం ప్రధాన వీధుల్లో పోలవరం డిఎస్‌పి సురేష్‌కుమార్ ఆధ్వర్యాన పోలీస్ కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల గురించి పట్టణానికి సెంట్రల్ ఫోర్స్ సిఎస్ఎఫ్ పంపించడం జరిగిందన్నారు. ఎస్‌పి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెంలో సిఎస్ఎఫ్ సుమారు 90 మంది వచ్చారని వాళ్లతో మార్చ్ పార్ట్ చేపిస్తున్నామని, ప్రజలందరూ ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

పోలవరం మత్స్యకారులు

ప్రజాశక్తి - పోలవరం

ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో అర్హత లేని వారికి రూ.23 లక్షల రుణాలను ఇచ్చిన మత్స్యశాఖ అధికారుల తీరుపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని పోలవరం గోదావరి ఫిషర్మెన్ బోట్ మాన్ మత్స్యకార సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మత్స్యకార సొసైటీ సభ్యులు మత్స్యకారులు, మత్స్య శాఖ అధికారుల అవినీతి అక్రమాల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో రూ.23 లక్షల నిధులతో నాలుగు చక్రాల వాహనం సామాజిక వర్గానికి చెందిన మత్స్య శాఖకు సంబంధంలేని ఒక వ్యక్తికి మంజూరు చేశారన్నారు. తాము ఎన్నో ఏళ్లుగా వాహనాల కోసం రుణాలకు దరఖాస్తులు చేసుకున్నా అధికారులు తిరస్కరించారని, మత్స్యశాఖ నుంచి మంజూరు చేసిన రూ.23 లక్షల నిధుల విషయంలో రుణం పొందిన వారిపై, రుణం మంజూరు చేసిన వారిపై, మత్స్యశాఖ అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి బోట్ మెన్ అండ్ ఫిషర్ మాన్ సొసైటీ ప్రెసిడెంట్ ముంగర వెంకట్రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందజేత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు శాశ్వత రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందించడం అనేది గొప్ప విషయమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని 9వ సచివాలయం పరిధిలో పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. సుమారుగా 140 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి జంగారెడ్డిగూడెం మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైసిపి సీనియర్ నాయకులు మేడవరపు విద్యాసాగర్, కౌన్సిలర్ దొంతు మాధవ్, బత్తిన చిన్న అందజేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పేర ప్రతి పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేశారన్నారు. మీరందరూ తప్పనిసరిగా 2024 ఎలక్షన్‌లో జగన్మోహన్ రెడ్డి బలపరిచిన వైసిపి అభ్యర్థులు ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్, చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయ రాజుని ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు.

ప్రత్యేక డిఎస్‌సి సాధనకు 10న మన్యం బంద్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఈనెల 9వ తేదీ లోపు ఆర్డినెన్సు జారీ చేయకపోతే ఈనెల 10న రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ మన్యం బంద్ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, కార్యదర్శి దర్శుల రమేష్ అన్నారు. స్థానిక ఆదివాసీ విజ్ఞాన కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలు ఆదివాసీలకు ఇవ్వాలన్నారు. జిఒ నెంబర్ 3 రిజర్వేషన్ కోసం టిఎసి తీర్మానం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఆదివాసి స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిచో ఈనెల 10న బంద్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరావు, సుంద్రు బుల్లెమ్మ, కార్యదర్శులు కారం భాస్కర్, మడకం ఏసుబాబు, తెల్లం వెంకటలక్ష్మి, పట్ల లక్ష్మయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.నాగమణి, వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు తామా ముత్యాలమ్మ పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

రైలు ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

రైలు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఏలూరు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెనాలి పట్టణానికి చెందిన నరిసెట్టి సాయిరాం(27) స్థానికంగా కూలీ పనులు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఈక్రమంలో సోమవారం ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలోని నూజివీడు రైల్వే స్టేషన్ దాటిన తర్వాత గుర్తుతెలియని రైలు బండి సాయిరామ్‌ను ఢీకొంది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నంబూరు ఆదినారాయణ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 13 మందికి జరిమానా

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మందికి రూ.10 వేల జరిమానా విధిస్తూ ఏలూరు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి సోమవారం తీర్పునిచ్చారు. ఏలూరు ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొత్తం 13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వెంటనే వీరిపై కేసులు నమోదు చేసి సోమవారం 13 మందిని ట్రాఫిక్ పోలీసులు న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. న్యాయమూర్తి వీరికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - చింతలపూడి

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని, రెండు టన్నులున్నర బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కి అప్పజెప్పినట్లు తెలియజేశారు.

నాటుసారా తయారీదారునిపై కేసు

టి.నరసాపురం: నాటుసారా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కె.వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అల్లంచర్ల, రాజుపాలెం, పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివారులో ఉన్న అటవీ భూమిలో ప్రభుత్వం నిషేధించినా.. నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడిచేసి వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ద్విచక్ర వాహనంతో పాటు 4 లీటర్ల నాటుసారా, సార తయారు చేసే సామాగ్రి స్వాధీనం చేసుకుని, 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు.

'సాగు భూములకు హక్కు పట్టాలివ్వాలి'

ప్రజాశక్తి - ముసునూరు

అటవీ, బంజరు సాగు భూములకు పట్టాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ముసునూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద అటవీ, బంజరు భూమి సాగు పట్టాల సాధనకై సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముసునూరు పంచాయతీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో గత 50 సంవత్సరాల నుంచి అటవీ భూములు సాగులో ఉన్న వారికి ఇంతవరకు సాగు పట్టాలు ఇవ్వలేదన్నారు. ఈ భూములకు సంబంధించి ఎక్కువ శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలే సాగుదారులుగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా వీరికి వర్తించదు, వీరికి ఏ లబ్ధి చేకూరడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి సాగు దారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిప్యూటీ తహశీల్దార్ వి.కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి నాగేంద్రరావు, రైతు సంఘం నాయకులు కూచిపూడి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంగల వెంకటేశ్వరరావు, అబ్బూరి రంగారావు, బూరుగు బాబురావు, కర్ర రామకృష్ణ, చంచన నాగార్జున, కాట్రు జయరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి గ్రామానికి చెందిన బాయన రంగా కృష్ణబాబు గారి భార్య బాయన వనజకు చెందిన ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి గ్రామంలో గల ఆర్.యస్. నెం. 409/4రు దాఖలా య. 1.50 సెంట్లు వ్యవసాయ భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజు (5911/2011) పోయినది. ఆచూకీ తెలిసినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చగలరు.

బాయన వనజ
(భర్త) రంగా కృష్ణబాబు
బొద్దనపల్లి గ్రామం,
ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా,
సెల్: 79817 77818

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ పశ్చిమగోదావరి, ఏలూరు వారి కోర్టులో
E.P. No. 28/2018 in O.S. No. 107/2016

Between:
Savalam Srinivasa Rao ...*Petitioner/ DHr*
AND
Kolla Rambabu ...*Respondent/ JDr*

పై నంబరు గ్రంధంలో డిక్రీ బాకీ రాబట్టుకునే నిమిత్తం జె.డి.ఆర్. Mr. Kolla Rambabu గారి ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. **ది. 19-03-2024న ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఎవరైననూ వేలం పాటలో పాల్గొని స్థిరాస్తిని వేలంలో పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరములు

W.G.Dist., Chintalapudi Sub-Registry, Chintalapudi Mandal, Venkatapuram Village, on extent of Ac. 0-98 cents of land in R.S. No. 75/4 and 76/3 which is within the following boundaries.
EAST: land of Kolla Venkayya.
SOUTH: Land of Dangeti Sarada.
WEST: Land Gogunta Satyanarayana, Gogunta Venkanna etc.,
NORTH: Panta Kaluva
DHR Value: Rs. 8,00,000/-
Ameena Value: Rs. 12,00,000/-

KAMATAM SUBBA RAO (BALA)
GANDIKOTA SITARAMA RAJU
Advocates, Eluru
Cell: 9848143317, 9063899824

ప్రకటన
మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 614/2022

Between:
వాది: పులవర్తి రామ సూర్యనారాయణమూర్తి
AND
ప్రతివాది: కవురు సుధాకర్,
S/o. సత్యన్నారాయణ,
డో.నెం. 22-71, ప్రకాశం వీధి,
వేల్పూరు, తణుకు JCJ.

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా సమను అమలు నిమిత్తము **ది. 05-3-2024 సం॥రం తేదీనకు కోర్టు వారు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//By Order//
కె.ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్
వాది తరుపు అడ్వకేట్
తణుకు సెల్: 9848142784

KANAKADURGA FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: -1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్‌ఆర్‌పేట, ఏలూరు.
- ఏలూరురోడ్డు, లక్ష్మిథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్నపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- గ్రౌండ్‌ఫ్లోర్,అక్షరానంద స్కూల్ ఎదురు, ధర్మాజీగూడెం-534462, ఏలూరు జిల్లా.
- 16-225, ఫస్ట్‌ఫ్లోర్, పాతబస్టాండ్ దగ్గర, జివిమాల్ సూపర్ మార్కెట్, మెయిన్‌రోడ్డు, చింతలపూడి. ఫోన్ :9492934845

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2,250.0 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
ELURU AREA CELL NO- 80088 12798

ప్రకటన

వనచర్ల వెంకటేశ్వరరావు, S/o. భాస్కరరావు, 57 సం॥లు, జెట్టిపాలెం గ్రామము, మొగల్తూరు మండలం, ప॥గో॥జిల్లాలో నివసిస్తున్న నేను తెలియజేయునది ఏమనగా,

ది. 23-1-1984న నేను నా సోదరులు అయిన **వనచర్ల భానుప్రసాద్ మరియు చంద్రశేఖర్** లు జాయింటుగా **R.S. No. 1279-3A,** రామన్నపాలెం గ్రామములో **Ac. 4-36 cts** భూమిని క్రయ దస్తావేజు **నెం. 107/1984** ద్వారా క్రయము పొందియున్నాము. అనంతరము మాలో ఒకరయిన మా సోదరుడు చంద్రశేఖర్ **ది. 2-2-2006న మరణించినారు.** వారికి విజయశ్రీ అను భార్యను మెహర్ చైతన్య అను వారలు కుటుంబ సభ్యులయి ఉన్నారు.

తదుపరి మేము జాయింటుగా కొన్న ఆస్తిని మరియు ఉమ్మడి ద్రవ్యంను **ది. 27-12-2017, Regd. Partition Deed No. 2375/2017** ద్వారా పంచుకొని యున్నాము. మా సోదరుడయిన దివంగత చంద్రశేఖర్‌కు భార్య, కుమారులు తప్ప మరెవరూ లేరు. కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము లేనందు వలన ఈ ప్రకటన ద్వారా ధృవీకరించుచున్నాము.

27-12-2017న జరిగిన పంపకంలో నాకు య. 1.28 భూమి వచ్చినది. దరిమిలా ఆ భూమిని ఇండ్ల స్థలములుగా మార్చి అందు 242 చ॥గ॥ నా భార్య అయిన అరుణకుమారికి 9-1-2020న Settlement ద్వారా **Regd. No. 81/2020** దఖలు పరచియున్నాను.

శ్రీమతి అరుణకుమారి లోను నిమిత్తం Finance కంపెనీ వారిని సంప్రదించగా ఈ ప్రకటన కోరిన మీదట ఇచ్చుచున్నాను.

వనచర్ల వెంకటేశ్వరరావు
S/o. భాస్కరరావు
జెట్టిపాలెం గ్రామం, మొగల్తూరు మండలం
పశ్చిమగోదావరి జిల్లా

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 53/2023 in O.S. 239/18

బిట్వీన్:
శీరం నాగేంద్రరావు -*డి. హెచ్. ఆర్.*
Vs
దేవబత్తుల పెద్దింట్లు వగైరాలు -*జె. డి. ఆర్‌లు*

4th JDR Address:
Peelluri Mariyamma, W/o. Bhaskara Rao, aged 49 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

5th JDR Address:
Dasari Vijaya, W/o. Yohan, aged 44 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

6th JDR Address:
Martha Jaya, W/o. Venkataratnam, aged 42 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

7th JDR Address: Musala Dayamani, W/o. Yakobu, aged 40 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

9th JDR Address: Ballarapu Janshi Rani, W/o. not known, aged 36 years, House wife, D.No. 1-39, 1st Ward, Ganapavaram, Ganapavaram Mandal.

పై నంబరు E.P. నందు పైన ఉదహరించిన 4 to 7 మరియు 9 జె.డి.ఆర్‌లు కోర్టు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచుండగా శ్రీ కోర్టు వారు వారికి సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చినారు. కావున పై నంబరు జె.డి.ఆర్‌లు **ది. 13-3-2024న ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు నందు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు అయ్యి వారి ఆక్షేపణలు తెలియజేసుకొన గలరు. లేనియెడల వారి పరోక్షంన తీర్పు గావింతురని యిందుమూలంగా తెలియజేయడమైనది.

డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాది
G.K.DURGA DEVI
Advocate, Tadepalligudem
Cell: 9985592776

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 304-306/ GGMP-General & General/2023-24, Dated. 04-03-2024.

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing Ground Levelling and Providing CC Roads at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **3** with an amount of Rs. **27.84** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 06-03-2024. Last date of receipt of tenders is 11-03-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU